# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 11-06-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **భారతదేశపు సంప్రదాయ అభ్యసన ప్రక్రియ యోగా అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ అన్నారు.**

2. **రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.**

3. **రాష్ట్రంలో 9 వేల 500 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రాజెక్ట్‌లను అభివృద్ధి చేస్తోందని రవాణా శాఖ మంత్రి ఎమ్. రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.**

4. **పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.**

==========================

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పల్నాడు, తిరుపతి జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.

అనంతపురం జిల్లాలో ఈరోజు నిర్వహించిన యోగా కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యోగా పట్ల అవగాహన కల్పించేందుకు అనంతపురంలో అనేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

--------------------------

భారతదేశపు సంప్రదాయ అభ్యసన ప్రక్రియ యోగ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొని.. యోగాసనాలు వేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఒత్తిడి నుంచి ఉపశమనానికి యోగా దోహదపడుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగం చేసుకోవాలని మంత్రి పేర్కొంటూ...

..వాయిస్... 26 సెకన్లు

--------------------------

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలోనిర్వహించిన "ఏరువాక" కార్యక్రమంలో ఆమె ఈ రోజు పాల్గొన్నారు. ఇందులో భాగంగా హోంమంత్రి భూమి పూజ చేసి నాగలితో పొలం దున్నారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, నూతన సాంకేతికతకు అనుగుణంగా ఆధునీకరణ పరికరాలను రైతులకు అందజేస్తున్నామన్నారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందజేస్తున్నామని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలో 9 వేల 500 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టలను అభివృద్ధి చేస్తోందని రవాణా శాఖ మంత్రి ఎమ్. రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రయాణీకుల సౌకర్యం కోసం ఢిల్లీ నిజాముద్దీన్ సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలుకు అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వేస్టేషన్‌లో ఒక నిమిషం పాటు నిలుపుదల చేసే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి స్టేషన్ నుంచి రైలును ఈరోజు ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధుల విన్నపం మేరకు రాజంపేటలో స్టాపింగ్ సౌకర్యం కల్పిస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గుంతకల్లు డివిజన్ పరిధిలో 450 కోట్ల రూపాయలతో పలు రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నారని మంత్రి చెబుతూ...

వాయిస్ .. 32 సెకన్లు

---------------------------

ఎరువుల అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ సంచాలకులు డిల్లీరావు హెచ్చరించారు. 'ఎరువుల సరఫరా– పంపిణీ' అంశంపై అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులతో నిన్న గుంటూరులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపారులు ఎరువుల అమ్మకాల్లో ఈ– పోస్ యంత్రంలో రియల్ టైం స్టాక్ రసీదు విధానం పాటిస్తే రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఎరువులను అంచనా వేసుకోవచ్చన్నారు. ఎరువుల సరఫరాదారులు, వ్యాపారులు నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.

---------------------------

గత దశాబ్ద కాలంలో భారత్ అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు సాధించింది. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం అనే అంశాల ఆధారంగా గత 11 సంవత్సరాలలో కీలక రంగాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ప్రతి పౌరుడి జీవితాన్ని ఎలా సులభతరం చేశాయో ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్ .. 36 సెకన్లు

---------------------------

రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని భారతీయ వరి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డీవీకే నాగేశ్వరరావు సూచించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు కొడవలూరు మండలంలోని రామన్నపాళెంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూసార పరీక్షల ద్వారా భూమి ఆరోగ్యం తెలుసుకుని ఎరువులు వినియోగించుకోవచ్చన్నారు. సహజ సిద్ధమైన ఎరువులను వినియోగించి పంటలను

సాగు చేయడం ద్వారా ఆరోగ్యకర ఉత్పత్తులు ప్రజలకు అందుతాయని తెలిపారు.

---------------------------

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రకాశం జిల్లా పొదిలిలో పొగాకు రైతులతో ఆయన ఈరోజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గిట్టుబాటు ధరపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ..

..వాయిస్... 32 సెకన్లు

---------------------------

బాల్య వివాహాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాలికల విద్య, కిశోరి వికాసంపై సుంద్రు పుట్టి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. బాల్య వివాహాలు చేస్తే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. కౌమార దశలో రక్త హీనత బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టరు సూచించారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ పేర్కొంటూ...

వాయిస్...28.. సెకన్లు

======================